క్లుప్తంగా

గాజుల అలంకరణలో దుర్గామాత



అలమండలో గాజుల అలంకరణలో దుర్గామాత

జామి: మండలంలోని అలమండ గ్రామంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా దుర్గామాత అమ్మవారికి గాజులతో అమ్మవారిని అలంకరణ గావించారు. ఆలయ అర్చకులు శర్మగారి ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు చేశారు. అనంతరం అమ్మవారికి సారె సమర్పించారు. మండల కేంద్రమైన జామి వాసవిమాత అమ్మవారిని తమలపాకులతో అలంకరణ గావించి ప్రత్యేక పూజలు గావించారు.

టీచర్ అవతారమెత్తిన ఎంపీడీఓ



కేజీబీవీ పాఠశాలలో తెలుగు పాఠ్యాంశాన్ని బోధిస్తున్న ఎంపీడీఓ

వేపాడ: విద్యార్థులు శ్రద్ధతో చదువుకుని బాధ్యతతో ఉన్నత స్థాయికి ఎదగాలని ఎంపీడీఓ బీఎస్ఎన్ కూర్మనాథ్ పట్నాయక్ అన్నారు. స్థానిక కస్తూర్బా గాంధీ విద్యాలయాన్ని శుక్రవారం ఆయన సందర్శించారు. తరగతి గదిలో విద్యార్థులకు బోధన చేశారు. తెలుగు పాఠ్యాంశంపై బోధన చేసిన ఆయన విద్యార్థులను ప్రశ్నించి సమాధానాలు రాబట్టారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని రుచి చూశారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ఆయన వెంట పలువురు ఉపాధ్యాయులు ఉన్నారు.


కరాటే పోటీల్లో విద్యార్థుల సత్తా

కొత్తవలస : జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ఈ నెల 29న విజయగనరం జిల్లా కేంద్రంలో రాజీవ్ క్రీడా ప్రాంగణంలో నిర్వహించిన కరాటే పోటీల్లో మండలానికి చెందిన విద్యార్థులు సత్తా చాటారు. ఒకినవా కరాటే ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన అండర్ – 11 విభాగంలో ఇ.దేవకీలత, అండర్ – 14 విభాగంలో కె.జయశ్రీ,, అండర్ – 13 విభాగంలో పి.సాయిజగన్, అండర్ – 17 విభాగంలో కె.లక్ష్మీదీపక్ ప్రథమ స్థానాలు సాధించినట్టు కోచ్ కర్రి సూర్యనూకరాజు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అండర్ – 10 విభాగంలో ఇ.శ్రీలక్ష్మీప్రసన్న ద్వితీయ స్థానం సాధించినట్లు తెలిపారు. కరాటే పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పలువురు అభినందించారు.

బాణ సంచా తయారీ కేంద్రంపై పోలీసుల దాడి

కొత్తవలస : మండలంలోని దేవాడ గ్రామం సమీపంలో అక్రమంగా తయారు చేస్తున్న బాణ సంచా తయారీ కేంద్రంపై కొత్తవలస సీఐ ఎస్.షణ్ముఖరావు తన సిబ్బందితో కలిసి శుక్రవారం దాడి చేసారు. ఎటువంటి అనుమతులు లేకుండా వివిధ రకాల మందు గుండు సామగ్రి తయారు చేసేందుకు సిద్ధంగా ఉంచిన సామగ్రిని స్వాధీనం చేసుకున్నట్టు ఆయన తెలిపారు. కేంద్రం నిర్వాహకుడు దాసరి పెంటయ్యపై కేసు నమోదు చేసినట్టు సీఐ తెలిపారు. అనంతరం సీఐ మాట్లాడుతూ అనుమతులు లేకుండా బాణా సంచా తయారీ చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ తరహా కేంద్రాలపై ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేసామన్నారు. బాణ సంచా తయారీకి సంబంధించి సమాచారం ప్రజలకు తెలిస్తే తమకు తెలియజేయాలని సీఐ కోరారు. వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని పేర్కొన్నారు. దాడుల్లో సీఐతో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కోరం లేకుండా ఎన్నిక ఎలా!



మాట్లాడుతున్న గణేష్ తదితరులు

గజపతినగరం రూరల్: మండలంలోని కెంగువ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్ ఎన్నిక కోరం లేకుండానే అధికారులు నిర్వహించడం దారుణమని వైఎస్సార్‌సీపీ నాయకుడు లెంక గణేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కొండల అప్పయ్యమ్మ, సూరిబాబు దంపతుల కుమార్తె కొండల దుర్గ పాఠశాలలో 3వ తరగతి చదువుతుందని, అయితే ఎన్నికకు సంబంధించి దుర్గ తల్లిదండ్రులు ఇరువురూ లేకుండానే వారి స్థానంలో వేరే వారితో వేలిముద్రలు వేయించి అధికార పార్టీకి చెందిన నాయకులు ఎన్నికను జరిపించారని ఆరోపించారు. ఈ ఎన్నిక చెల్లదని, తక్షణమే రద్దు చేయాలని లేకుంటే కోర్టును ఆశ్రయిస్తామని గణేష్ తెలిపారు. ఆయనతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు ఉన్నారు.

వాడ వాడలా.. వన మహోత్సవం



లక్కవరపుకోట: ఏపీ మోడల్ స్కూల్‌లో మొక్కలను నాటి ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి



గుర్ల: ప్రభుత్వ కళాశాల వద్ద మొక్కలు నాటుతున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

మొక్కలు నాటడడంతో పాటు వాటిని సంరక్షించడంతోనే పర్యావరణాన్ని పరిరక్షించగలమని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారితో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు అన్నారు. వన మహోత్సవం సందర్భంగా పలుచోట్ల మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ర్యాలీలు నిర్వహించారు. మొక్కలు పెంచుదాం.. పర్యావరణాన్ని కాపాడుదాం.. అంటూ నినదించారు. మొక్కల సంరక్షణకు ప్రతిజ్ఞ చేశారు. ఆయా కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు. – సాక్షి నెట్‌వర్క్



కొత్తవలస : బీఆర్ అంబేడ్కర్ గురుకులంలో మొక్కలను నాటుతున్న ఎంపీపీ, జెడ్పీటీసీలు ఎన్.గోపెమ్మ, ఎన్.శ్రీదేవి తదితరులు



ఎస్.కోట: ధర్మవరం హైస్కూల్‌లో మొక్కలు నాటుతున్న తహసీల్దార్ అరుణకుమారి



గజపతినగరం రూరల్: మొక్క నాటుతున్న ఎంపీపీ జ్ఞానదీపిక



జామి: మొక్కలు నాటుతున్న ఎంపీపీ అరుణ తదితరులు



మెరకముడిదాం : ఎంఆర్‌సీ కార్యాలయం ఆవరణలో మొక్కలను నాటుతున్న ఎంఈఓ చంద్రశేఖర్, ఎంఆర్‌సి సిబ్బంది సీఎంఆర్‌టీలు



దత్తిరాజేరు: పి.లింగాలవలస ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటుతున్న ఎంపీడీఓ సుబ్రమణ్యం



చీపురుపల్లి రూరల్(గరివిడి): గరివిడి మండలం గొట్నంది గ్రామంలో మొక్కలు నాటుతున్న అధికారులు



చీపురుపల్లి: మెయిన్‌రోడ్‌లో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న ఎంపీపీ వెంకటనర్సమ్మ, అధికారులు



వేపాడ: బక్కునాయుడుపేట గురుకుల పాఠశాలలో మొక్కలు నాటుతున్న అధికారులు

క్వారీ అనుమతులకు ప్రజాభిప్రాయ సేకరణ



ప్రజాభిప్రాయ సేకరణలో మాట్లాడుతున్న జేసీ సేతుమాధవన్

వేపాడ: మండలంలోని వీలుపర్తి పంచాయతీ పెదదుంగాడ రెవెన్యూలో క్వారీ అనుమతులకు సంబంధించి పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణను ఏపీ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. పెదదుంగాడ సమీపంలోని కొలికిపాలెంలో మైనింగ్ ఈఈ సరిత అధ్యక్షతన జేసీ సేతుమాధవన్ సమక్షంలో ప్రజాభిప్రాయ సేకరణ చేశారు. పెదదుంగాడ సర్వే నెం. 07లో 2.00 హెక్టార్లలో రోడ్డు మెటల్ సంవత్సరానికి 75,000 క్యూబిక్ మీటర్లు తవ్వకం కోసం నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణలో పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ చినదుంగాడ, పెదదుంగాడ, కొలికిపాలెం గ్రామస్తులకు తాగునీరు సదుపాయం కల్పించాలని కోరారు. వీలుపర్తి–వావిలపాడు ప్రధాన రహదారి నుండి చినదుంగాడ వరకు ఉన్న రహదారిని అభివృద్ధి చేయాలని, స్థానికులకు ఉపాధి కల్పించాలని, బ్లాస్టింగ్ తగ్గించాలని, మొక్కలు నాటి రహదారులను తడపాలని కోరారు. గ్రామస్తులకు ఇబ్బందులు లేకుండా అనుమతులు ఇవ్వాలని కోరారు. దీనిపై యాజమాన్యం స్పందించి రహదారి అభివృద్ధి చేస్తామని, క్వారీ యాజమాన్యం సంయుక్తంగా తాగునీటి సదుపాయం కల్పిస్తామని హామీ ఇచ్చారు. జేసీ మాట్లాడుతూ ప్రజల అభిప్రాయంతో నివేదిక సంబంధిత ఉన్నతాధికారులకు నివేదిస్తామన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి తహసీల్దారు సన్యాసినాయుడు, వీలుపర్తి గ్రామపెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మరిడిమాంబ విగ్రహ ప్రతిష్ఠ

కొత్తవలస : మండలంలోని రాజుపాత్రుని పాలెం గ్రామంలో నూతనంగా నిర్మించిన మరిడిమాంబ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని శుక్రవారం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. గ్రామానికి చెందిన ఇమంది శ్రీను భక్తుల సహాయంతో గుడిని నిర్మించారు. విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం భారీ ఎత్తులో అన్న సమారాధన ఏర్పాటు చేసారు.

శ్రీరాంపురంలో వైద్య శిబిరం



వైద్య పరీక్షలు చేస్తున్న సిబ్బంది

లక్కవరపుకోట : మండలంలోని శ్రీరాంపురం గ్రామంలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నిర్వహించిన వైద్య శిబిరంలో డాక్టర్ తేజారెడ్డి ఆధ్వర్యంలో 62 మందికి వైద్య పరీక్షలు చేశారు. నెల వారీ బీపీ, సుగర్ వ్యాధిగ్రస్తులకు అవసరమైన మందులు అందజేశారు. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో ఎక్కువ మంది జ్వరాలతో బాధపడుతున్న వారిని పరీక్షించారు. అనంతరం గ్రామంలోని ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యార్థులను పరీక్షించారు. వైద్య సిబ్బంది కె.రాజు, గౌరి, హేమా తదితరులు తమ వంతు సేవలు అందించారు.

ఇదీ రహదారే...



వేపాడ ప్రధాన రహదారిలో రోడ్డుకిరువైపులా ఏర్పాటు చేసిన కాలువలు పూడుకుపోవడంతో వర్షం పడితే నీరు రహదారిపై ప్రవహిస్తోంది. దీంతో ఈ మార్గంలో పాదచారులు సైతం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వాహన ప్రయాణం మరింత ఇబ్బందికరంగా మారింది. సంబంధిత అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. – వేపాడ

పౌర హక్కులపై అవగాహన

కొత్తవలస : మండలంలోని చిన్నిపాలెం గ్రామంలో సివిల్‌రైట్స్ డే సందర్భంగా పౌరహక్కులపై తహసీల్దార్ నీలకంఠరావు శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ సమానమే ఎవరిపైనా వివక్షత చూపరాదని సూచించారు. గ్రామంలో ఎటువంటి కుల వివక్షత చూపకూడదని అందరూ కలిసిమెలిసి వుండాలని అన్నారు. గ్రామంలోని టీ, కాఫీ హోటళ్లలో రెండు గ్లాసుల విధానం ఉండకూడదని అందరూ సమాన భావంతో ఉండాలని కోరారు. అనంతరం గ్రామంలో గల హరిజన వాడలో పర్యటించి వారికి అందుతున్న సౌకర్యాలను పరిశీలించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ టి.రమేష్, అంగన్‌వాడీ సిబ్బంది ఉమాదేవి, లక్ష్మీబాయి, గ్రామ సర్పంచ్ ఆర్.పద్మలత తదితరులు పాల్గొన్నారు.



పౌరహక్కులపై వివరిస్తున్న తహసీల్దార్ నీలకంఠరావు

మహాలక్ష్మీదేవికి లక్ష కుంకుమార్చనలు



మహాలక్ష్మీదేవికి లక్ష కుంకమార్చన నిర్వహిస్తున్న మహిళలు

కొత్తవలస : మండలంలోని తుమ్మికాపల్లి గేటు సమీపంలో గల ఓం సదనంలో శ్రావణమాసం నాల్గో శుక్రవారం సందర్భంగా మహాలక్ష్మి దేవికి లక్ష కుంకుమార్చన కార్యక్రమాన్ని బ్రహ్మశ్రీ అంపోలు ఉమామహేశ్వరశర్మ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. పూజా కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు కుంకుమ, లక్ష్మీదేవి రూపం, గాజులు, రవికలు, ప్రసాదం ఓం సదనం నిర్వాహకులు సమకూర్చారు. పూజా కార్యక్రమంలో వందలాది మంది మహిళలు పాల్గొన్నారు. కార్యక్రమంలో కిరణ్‌కుమార్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.

జామి: మండలంలోని కుమరాం గ్రామంలో కల్యాణ నగర్ కాలనీలో లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో వరప్రసాద్ ఆచార్యులు ఆధ్వర్యంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు గావించారు. 108 మంది మహిళలతో సామూహిక కుంకుమ పూజలు చేశారు. ఆలయంలో వైభవంగా అష్టోత్తర పారాయణం గావించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



జామి: లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో సామూహిక కుంకుమ పూజలు

యూపీఎస్ వద్దు.. ఓపీఎస్ ముద్దు



ఎస్.కోట: తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న యూటీఎఫ్ నాయకులు



మండల విద్యా వనరుల కేంద్రం వద్ద నిరసన తెలుపుతున్న యూటీఎఫ్ ప్రతినిధులు

శృంగవరపుకోట: కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్ తమకు ఆమోదం కాదని యూటీఎఫ్ నాయకులు స్పష్టం చేశారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద యూపీఎస్ వద్దు.. ఓపీఎస్ ముద్దు అంటూ శుక్రవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన యూపీఎస్‌ను ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించేది లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జీపీఎస్ రద్దు చేసి, ఓపీఎస్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. యూపీఎస్ వద్దు... ఓపీఎస్ ముద్దు అంటూ నినాదాలు చేశారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి జి.వి.రమణ, జిల్లా కార్యవర్గ సభ్యులు జి.వెంకటరావు, మండల ప్రధాన కార్యదర్శి ఎ.శ్రీనివాస్, మహిళాధ్యక్షురాలు ఎ.వి.లక్ష్మి, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గజపతినగరంలో...

గజపతినగరం : కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్‌ను వ్యతిరేకిస్తూ గజపతినగరం తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో శుక్రవారం యూటీఎఫ్ నిరసన తెలిపింది. ఈ సందర్భంగా యూటీఎఫ్ జిల్లా కోశాధికారి చింతా భాస్కరరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన యూపీఎస్‌ను ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించేది లేదని, రాష్ట్ర ప్రభుత్వం జీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను అమలు చేయాలని ఆయన డిమాండు చేశారు. అనంతరం స్థానిక డిప్యూటీ తహసీల్దార్ సత్యనారాయణకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా ఆడిట్ కమిట్ కన్వీనర్ అల్లు శంకరరావు, రాష్ట్ర కౌన్సిలర్ కె.అప్పారావు, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యుడు జి.వి.నారాయణ పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఓపీఎస్ అమల్లోకి తీసుకురావాలి : యూటీఎఫ్

చీపురుపల్లి: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు పాత పెన్షన్ స్కీం (ఓపీఎస్)ను అమల్లోకి తీసుకురావాలని యూటీఎఫ్ డిమాండ్ చేసింది. మండల కేంద్రంలోని మండల విద్యా వనరుల కేంద్రం వద్ద యూటీఎఫ్ నేతలు ప్లకార్డులు ప్రదర్శిస్తూ, నినాదాలు చేస్తూ శుక్రవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలనుకున్న యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్‌ను వ్యతిరేకిస్తున్నట్టు చెప్పారు. కాంట్రిబ్యూషన్ లేని పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేసారు. ఎన్నికల ముందు ప్రభుత్వం ఇచ్చిన హామీను నెరవేర్చుకోవాలన్నారు. యూపీఎస్, జీపీఎస్ వంటి పథకాలు కాకుండా పాత పెన్షన్ విధానం అమల్లోకి తీసుకురావాలని డిమాండ్ చేసారు. ఎన్నికల ముందు ప్రభుత్వం ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని కోరారు. కార్యక్రమంలో యూటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్లు ఎ.సత్యశ్రీనివాస్, గొర్లె పద్మావతి, జిల్లా గౌరవ అధ్యక్షుడు మీసాల అప్పలనాయుడు, జిల్లా కార్యదర్శి సూరు శ్రీనివాసరావు, మండల అధ్యక్షుడు ఎన్.బలరాం, మండల బాధ్యులు మీసాల రవికుమార్, డి.కృష్ణమూర్తి, ఎం.వరప్రసాద్, వై.వెంకటరమణ, కొట్ల రమణ తదితరులు పాల్గొన్నారు.

బర్మా కాలనీలో డ్రైడే

శృంగవరపుకోట: పట్టణంలోని బర్మా కాలనీలో కొట్టాం పీహెచ్‌సీ సిబ్బంది శుక్రవారం డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించారు. కాలనీలో పలు ఇళ్లకు వెళ్లి ఇళ్లలో పరిసరాలను పరిశీలించారు. నీటి నిల్వలు ఉన్న చోట దోమలు గుడ్లు పెట్టి లార్వా ఎలా వృద్ధి చెందుతుందన్న విషయాన్ని స్థానికులకు వివరించారు. సబ్ యూనిట్ ఆఫీసర్ బి. శ్రీనివాసరావు పాల్గొన్నారు.